విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 12, జనవరి 2023

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : సకలజనుల గుండె చప్పుడు అయినటువంటి విశాలాంధ్ర జాతీయ దిన పత్రిక 2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించడం గర్వకారణంగా ఉందని ప్రముఖ న్యాయవాది

తాతిరెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయం నందు విశాలాంధ్ర క్యాలెం డర్‌ను న్యాయవాదులు, రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ మా చిన్నతనంలో పదవ తరగతి పరీక్షలు రాసినప్పుడు ఫలితాలు తెలుసుకునేందుకు విశాలాంధ్ర పత్రిక కోసం తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులందరము ఎదురు చూసే వాళ్ళమని లేదా పట్టణానికి వచ్చి పాఠశాల దగ్గరికి వెళ్లి ఉపాధ్యాయుల ద్వారా ఫలితాలు తెలుసుకునే వారమని ఈ సందర్భ ంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కాగా విశాలాంధ్ర దినపత్రిక 1952 ఏర్పాట యిందన్నారు. పత్రిక ఆవిర్భావం నుండి అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం తమదైన శైలిలో వ్యాసాలు రాస్తూ ప్రజలను చైతన్య పరచడం విశాలాంధ్ర జాతీయ దినపత్రిక కే చెల్లిందని ఆయన కొనియాడారు. ప్రధానంగా అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రభుత్వానికి పత్రికా ముఖంగా తెలియపరచడం ఒక్క విశాలాంధ్ర పత్రిక మాత్రమే ముందు వరుసలో ఉంటుందని ఆయన తెలియజేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేకరులు ఉస్మాన్ భాష, సలాది.బాల ఓబయ్య,న్యాయవాదులు బాలాజీ,రజినికాంత్రాక్టర్‌మండ్ల.గుర్రప్ప, చింతల సుధాకర్, మద్దిలేటిలు ఉన్నారు.

సిద్ధేశ్వరం వద్ద బ్యారేజి నిర్మించాలి

విశాలాంధ్ర - నంద్యాల : రాయల సీమ రైతన్నలు బతకాలంటే సిద్దేశ్వరం వద్ద బ్యారేజ్ నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. నంద్యాల శోభా లాడ్జిలో రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో రాయలసీమ రైతన్నలు సాగునీటికి

పడుతున్న కష్టాలను వివరించారు. ప్రధానంగా కేంద్రప్రభుత్వం 12 వేల కోట్లతో రెండు రాష్ట్రాల మధ్య కడుతున్న ఐకాన్ బ్రిడ్జికి వ్యతిరేకులం కాదని, రాయలసీమ రైతన్నలను దృష్టిలో పెట్టుకొని సిద్దేశ్వరం వద్ద బ్యారేజి ఏర్పాటు చేస్తే రెండు రాష్ట్రాల రైతన్నలు బాగుపడతారని, బ్యారేజి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కెసిఆర్, వైఎస్ జగన్ కళ్ళు తెరిచి బ్యారేజి నిర్మాణానికి సహకరించాలని కోరారు. కేంద్రప్రభుత్వం 12 వేల కోట్లతో తెలంగాణ నుంచి తిరుపతి వరకు 167 జాతీయ రహదారి పేరుతో తెలంగాణ నుంచి కృష్ణానది, సోమశిలపై బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారని, ఈ ప్రాంత రైతన్నలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టు నిర్మించా లని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 28 న చలో సిద్దేశ్వరం బల ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కేంద్రం కళ్ళు తెరిపించడానికి త్వరలో చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు.సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా బైరెడ్డి రాయలసీమ రైతుల తరుపున పోరాటం సాగిస్తున్న అలుపెరుగని యోధుడన్నారు. వచ్చిన అవకాశం వదులుకుంటే రాయలసీమ రాళ్లసీమగా మరిపోతుందన్నారు. నంద్యాలలో తమ స్వార్థం కోసం కొందరు నాయకులు చాబోలు వద్ద 1000 ఎకరాలు ఇండస్ట్రియల్ హబ్ గా ప్రకటించి రైతుల కడుపు కొడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 28న చలో సిద్దేశ్వరం విజయవంతానికి తమ వంతు మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో కామిని వేణుగోపాల్ రెడ్డి, ఆర్పిఎస్ కృష్ణ, పేరా శ్రీధర్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చింతల సుబ్బారాయుడు, వెంకట రామిరెడ్డి, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు నాగశేషులు, పెద్ద బాబు, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగన్ సైకో పాలనలో ప్రజలు విసిగిపోయారు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాగిస్తున్న సైకో పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మండల, పట్టణ పార్టీ క్లస్టర్ ఇంచార్జీ, యూనిట్ ఇంచార్జీ, బూత్ కన్వీనర్లు మరియు నాయకులు, కార్యకర్తలు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ అర్ధరాత్రి చీకటి జీవోలు జారీ చేస్తూ సైకో లాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్

మోహన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, శ్రీ నారా లోకేష్ ల సభలకు, ర్యాలీ లకు తండోప తండాలుగా తరలి వస్తున్న జన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేకే జీవో నం.1 తీసుకు వచ్చారని అన్నారు. ధన దాహంతో రాష్ట్రంలో ఎక్కడ చూసిన అక్రమాలు, ఆక్రమణలు, దోపిడీ లకు వైసిపి నాయకులు తెరలేపారన్నారు. ఇష్టానుసారంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచేశరని డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు దేశంలోనే అత్యధికంగా ఉన్నాయని ఇదేం ఖర్మ అని ప్రజలు వాపోతున్నారు అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో జగన్ పని అయిపోయింది, నియోజకవర్గం లో శిల్పా చక్రపాణి రెడ్డి పని కూడా అయిపోయింది. రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే నని అన్నారు. పట్టణంలో నిర్వహించే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, వేణు గోపాల్, కలిముల్లా, తిరుపతయ్య, అబ్దుల్లాపురం బాషా, రాజా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాఘుర్, శాబుద్దిన్, శంకరయ్య శర్మ, వెంకట్రావ్, ఫకృద్దిన్ గంగాధర రెడ్డి, రామూర్తి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని మల్యాల గ్రామంలో

బుధవారం చేపట్టిన గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం 3ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం అన్ని సక్రమంగా ఇస్తున్నారా లేదా అని అంగన్వాడి కార్యకర్తను అడిగి తెలుసుకోవడం జరిగింది. చిన్నపిల్లల విద్య పై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. అనంతరం గ్రామంలో గడప గడప తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర సంవత్సర కాలంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలియజేయడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని సచివాలయ అధికారులకు సూచించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకూర్మియా, సింగిల్ విండో చైర్మన్లు మద్దూరు హరి సర్వతం రెడ్డి, సగినేల ఉషనయ్య, ఎంపీడీవో శోభారాణి, ఇన్చార్జి తాసిల్దార్ పుల్లయ్య యాదవ్, మండల వ్యవసాయ అధికారిని శ్రావణి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ వేణు మాధురి, పిఆర్ఏఈ ప్రతాపరెడ్డి, అర్బన్ సీఐ విజయభాస్కర్, ఎస్సై ఎన్వి రమణ, గ్రామ వైసిపి నాయకులు శంకరయ్య, కోళ్ల బాపురం వెంకటేశ్వర్లు, బిజినవేముల మహేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణంలోని మండల విద్యా కార్యాలయం నందు మండల విద్యాధికారి స్వరూప మాట్లాడుతూ 12వ తేదీ గురువారం నుండి 18వ తేదీ బుధవారం వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సెలవుల్లో ఎవరైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం వారు తరగతులు నిర్వహిస్తే అట్టి వారిపై

కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సెలవుల్లో పాఠశాల హెడ్మాస్టర్లు నాడు నేడు పనులను ప్రతిరోజు పరిశీలిస్తూ వేగవంతం చేయాలని తెలిపారు.

వైసీపీ నాయకుడు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి అరెస్ట్

విశాలాంధ్ర - నంద్యాల : మహానంది మండల వైసీపీ నాయకుడు, మహానంది ఎంపిపి తండ్రి బుడ్డారెడ్డి శ్రీనివాస రెడ్డిని మహానంది పోలీసులు కిడ్నాప్ కేసులో అరెస్ట్ చేశారు. నాట కీయ పరిణామాల మధ్య ఆయనను నంద్యాలకు తరలించారు. మహానంది మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన వెలుగోటి జయనారపురెడ్డి అనే వ్యక్తి తనను కిడ్నాప్ చేసి, బెదిరించి బాండ్లు రాయించుకున్నట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి

బుధవారం బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డిని అరెస్టు చేసి ఆయనపై ఐపిసి 323, 448, 363, 342, 386,506,509 రెడ్ విత్ 34 కింద కేసులు నమోదు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ కు ఆదేశించడంతో పోలీసులు భారీ బందోబస్తు మధ్య నంద్యాల సబ్ జైలుకు తరలించారు. బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తన ఎదుగుదలను చూసి ఓర్వలేక తనపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. నిన్ననే తాను హైకోర్టు నుండి బెయిల్ తెచ్చుకొని జామీన్ ద్వారా బయటకు వచ్చానని, ఇంతలోనే తనపై తప్పుడు కిడ్నాప్ కేసులు నమోదు చేశారన్నారు. తన కూతురు ఒకరు సర్పం చిగా, మరొకరు ఎంపీపీగా ప్రజాసేవ చేస్తున్నారని, తన ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలా తప్పుడు కేసులు పెట్టడం భావ్యం కాదన్నారు. వీటిపై త్వరలో సిఎం జగన్‌నుకలిసి సమస్యలను, తనపై పెడుతున్న కేసుల గురించి వివరిస్తానన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో నిర్లక్ష్యం వీడాలి

విశాలాంధ్ర-మిడుతూరు : జగనన్న లేఔట్ లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాల్లో

నిర్లక్ష్యం వీడి వేగం పెంచాలని మిడుతూర్ ఎంపీడీవో జి. నాగశేషాచలం రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ మనజీర్ జిలాన్ సామున్ జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాల వారిగా కేటాయించిన వారపు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యమిస్తున్న తరుణంలో ఇళ్ల నిర్మాణాలను ఆలస్యం చేయకుండా కేటాయించిన లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా అన్ని స్టేజిలో పూర్తి చేయాలని సచివాలయ అధికారులకు ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లో ఏఏ స్టేజ్ లో ఇళ్ళ నిర్మాణా లను పూర్తి అయితే జియో టాగింగ్ చేసి యం బుక్ రాసి ఆయా స్టేజీలకు సంబంధించిన బిల్లును ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉగాది లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ ఫక్రుద్దీన్, గృహ నిర్మాణ శాఖ డిఈ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులను వేగవంతంగా గుర్తించండి

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాల్లో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి పనులను వేగవంతంగా గుర్తించాలని ఏపీడీ సాంబశివ రావు తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని ఉపాధి కార్యాల యంలో క్షేత్ర సహాయకులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. ఉపాధి కూలీలకు, జాబ్కార్డులకు ఆధార్ సీడింగ్ వేగవంతం చేయాలన్నారు. పథకంలో ఉద్యాన పంటలకు ఇస్తున్న సబ్సిడీలను రైతులకు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ఉపాధి కూలీలకు వందశాతం ఉపాధి పనులు లభించేలా పనులను గుర్తించాలని తెలియజేశారు. ఏపీవో నిర్మల,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వమే గృహాలు నిర్మించి ఇవ్వాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : జగనన్న లేఅవుట్ కాలనీలో అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసే సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వమే గృహాలు నిర్మించి ఇవ్వాలని లబ్ధిదారులు అధికారులకు తెలియజేశారు. బుధవారం ఉయ్యాలవాడ జగనన్న లేఔట్ కాలనీలో మండల అధ్యక్షురాలు బుడ్డ భాగ్యమ్మ అధ్యక్షతన గృహ నిర్మాణాలపై లబ్ధిదారులతో అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించక పోతే నెల రోజుల్లో పట్టాలు రద్దు చేస్తామని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మళ్లీ తిరిగి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. దీంతో అక్కడ ఉన్న లబ్ధిదారులు అసహనానికి గురై రెండు సంవత్సరాల క్రితమే మీరే గృహాలు నిర్మించుకోవాలని తెలియజేసి ఉంటే ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకునే వారమని, ప్రస్తుతం గృహాలకు సంబంధించిన ఇసుక, సిమెంటు, స్టీలు, కూలీలు ధరలు పెరిగాయని ప్రభుత్వం అందజేసే రూ.1,80,000 ఇంటి నిర్మాణానికి సరిపోదని అధికారులకు తెలియజేశారు. హౌసింగ్ డిఈ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించే గృహాల్లో కాంట్రాక్టర్లు నాణ్యత లేకుండా నిర్మిస్తుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు

లేని నిరుపేదలకు గృహాలు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వ భూములు లేనప్పటికీ ప్రైవేట్ భూములను రూ. 55 లక్షలకు కొనుగోలు చేసి అప్పట్లో పట్టాలు పంపిణీ చేసిందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కాలనీలో నిర్మాణాలకు సంబంధించి మౌళిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఏపీవో రవిప్రకాష్, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ఫణీత్ కృష్ణ, వీఆర్వో రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీం, ఏపిఎం శేఖర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సంక్రాంతి క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధ వారం జగనన్న సంక్రాంతి క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, నంది కొట్కూర్ జడ్పిటిసి సభ్యురాలు కరి మునిసా

బేగం, మిడుతూరు జడ్పిటిసి సభ్యులు యుగంధర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సంక్రాంతి నియోజవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. మొదటిరోజు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందని నియోజవర్గ స్థాయి నుంచి 75 టీములు పోటీలలో పాల్గొనేందుకు రావడం జరిగింది అన్నారు. నంది కొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న మల్లారెడ్డి, నంద్యాల, కర్నూల్ శాప్ కోఆర్డినేటర్లు స్వామి దాసు గారి రవికుమార్, శ్రీనాథ్ మిడుతూరు సింగల్ విండో చైర్మన్ నాగ తులసి రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, మిడుతూరు మండలం వైసిపి కన్వీనర్ లోకేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు నాయబ్, అబ్దుల్ రావుఫ్, చిన్న రాజు, ఆర్టీసీ బాబు, నంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీకాంత్, ముచ్చుమర్రి మధు, ఉస్మాన్ బేగ్, రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత, ఆహ్లాదాన్ని పెంచే విహారయాత్ర

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విహారయాత్రలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికతను పెంచేందుకు ఎంతగానో ఉపయోగపడతా యని అనంత విద్యాసంస్థల అధినేతలు అనంతరం రామ సుబ్బారెడ్డి, అనంత విజయలక్ష్మిలు అన్నారు. అనంత డిగ్రీ మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అనంత రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో హిస్టారికల్ టూర్‌కు బుధవారం బయలు దేరారు. ఈ సందర్భంగా అనంత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల చారిత్రాత్మక ప్రదేశాల సందర్శనలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాలలోని వివిధ చారిత్రాత్మ ప్రదేశాలను, ఆలయాలను విద్యార్థులతో కలిసి సందర్శించ నున్నట్లు తెలిపారు. విహారయాత్రలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థుల్లో ఇప్పటినుంచే ఆధ్యాత్మిక చింతన పెరిగేందుకు అవకాశం ఉందన్నారు. చారిత్రాత్మక ప్రదేశాల సందర్శన భాగంగా వాటిని ఏర్పాటు చేసిన, నిర్మించిన మహనీయుల చరిత్ర తెలుసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థిని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. తమ విహార యాత్రలో బాగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని మున్నార్, కొచ్చిన్, గురువాయర్, హొగ్నకాల్ వాటర్ ఫాల్స్, భవానీ, పళని, శ్రీరంగం ఆలయాలను సందర్శిస్తామన్నారు.

తలవంచని యోధుడు వడ్డె ఓబన్న

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మొదటి భారత స్వాతంత్య సంగ్రామానికి

ముందే బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారిని గడగడలాడించి,తలవంచని యోధుడే వడ్డే ఓబన్న అని ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలోని లలిత సుందరేశ్వరి ఆలయంలో స్వాతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న 216వ జయంతి వేడుకలను వడ్డెర సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీరిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరిపారు. సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటుకు ముందే రేనాటి గడ్డపై బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన వీరులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి,అతని సర్వ సైన్యాధిపతి వడ్డే ఓబన్నని తెలిపారు. సంజామల మండలం నొస్సం గ్రామంలో వడ్డే సుబ్బన్న, సుబ్బమ్మ లకు 11.01.1807న ఓబన్న జన్మించారన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఆప్త మిత్రులుగా ఉంటూ ఇరువురు బ్రిటిష్ వారిని రేనాటి గడ్డ నుండి తరిమి కొట్టేందుకు సైన్యంతో గెరిల్లా పోరాటం చేశారన్నారు. పోరాటంలో చివరికి బ్రిటిష్ వారి చేతుల్లో అసువులు భాషారన్నారు. విప్లవ వీరునిగా స్వాతంత్ర సమరయోధుడిగా ఆయన అందరి గుండెల్లో నిలిచిరన్నరు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన వీరులను మరమందరం స్మరించుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓబన్న జయంతిని అధికారికంగా జరపాలన్నారు.వేడుకల్లో బత్తుల నాగేశ్వరరావు, ఆంజనేయులు, టైలర్ శ్రీరాములు, వెంకటయ్య, కృష్ణమూర్తి, వెంకటసుబ్బయ్య, రాజు,వెంకటేశు, శ్రీనివాసులు, మధు, మోక్షిత్, విక్రమ్, తేజ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అవుకు : స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 24వ జయంతి వేడుకలను మండలంలోని రామాపురం గ్రామంలో వడ్డెర సంఘం అవుకు మండల అధ్యక్షుడు వడ్డే వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,రేనాటి ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సంస్థానంలో సర్వ సైన్యాధిపతిగా పనిచేసే ఆంగ్లేయుల గుండెల్లో దడ పుట్టించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి బాల్యమిత్రుడుగా, నమ్మిన ప్రాణ స్నేహితునిగా ఉంటూ బ్రిటిష్ పాలకుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆయనతో కలిసి పోరాటం చేసిన పోరాట యోధుడు వడ్డే ఓబన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, రామాంజనేయులు, నాగరాజు, దస్తగిరి, వెంకటరాముడు, వెంకటేష్, గోపాల్, రమణ ,అశోక్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధ్యక్షులు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా తరిగోపుల గ్రామంలో వారి విగ్రహాన్ని బుధవారం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో వడ్డే వడ్డే ఓబన్న గొప్ప యోధులని వారి పోరాట పటిమ అందరికి స్ఫూర్తిదాయకం అన్ని వారన్నారు. వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నాయకత్వంలో సైన్యాధిపతిగా ఉంటూ దేశం కోసం పోరాడి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు వడ్డె ఓబన్న అనేక పోరాటాలు చేశారని వారు కొనియాడారు. అలాంటి వీరుడు విగ్రహాన్ని తరిగొప్పుల గ్రామంలో ఆవిష్కరించడం చాలా సంతోషమని వారు అన్నారు. మాజీ జెడ్పిటిసి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ మండడి నారాయణరెడ్డి గిరీశ్వర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రమణ యాదవ్ నందికొట్కూరు బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు రవి కుమార్ రెడ్డి గ్రామ నాయకులు వడ్డే వెంకటేశ్వర్లు, వడ్డే సుంకన్న, వడ్డే మద్దిలేటి, బోయ కృష్ణుడు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలపై ఆడిట్

విశాలాంధ్ర-రుద్రవరం : మండల పరిధిలోని పెద్ద కంబలూరు గ్రామ పరిధిలోని 43 స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలపై సెర్ప్ అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలోని పాత సచివాలయంలో సీఆర్పీలచే ఆడిట్ నిర్వహిస్తున్నామని సిసి పుల్లయ్య తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు స్వయం సహాయక సంఘ సభ్యులు వారి ఆర్థిక బాగోగుల కోసం తీసుకున్న స్త్రీ నిధి, బ్యాంకు లోను, అంతర్గత లోలను తిరిగి సంఘ సభ్యులు బ్యాంకులకు సక్రమంగా చెల్లించే అంశాలపై అలాగే పుస్తకాల నిర్వహణ, గ్రూపు స్థితి గతుల పైన, తనిఖీ చేసి సభ్యులు తీసుకున్న అప్పులను సక్రమంగా బ్యాంకులకు చెల్లిస్తున్నారా లేదా అన్న అంశాలపై తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను పది సంవత్సరాలలోపు అనుభవం ఉన్న గ్రూపు 400రూపాయలు, పది సంవత్స రాల పైబడి అనుభవం ఉన్న గ్రూపులతో 500 రూపాయల చొప్పున ఆడిట్ నిర్వహణకై వసూలు చేయడం జరుగుతుందని, అలాగే అమరవీరుల వీర జవాన్ల కుటుంబాలకై 20 రూపాయలు, ఆడిట్ నిర్వహణ పుస్తకాలపై అలాగే వాటి నకలులకు 30 రూపాయలు సిఆర్పిలచే వసూలు చేసి వసూలు చేసిన నగదును ఎంఎంఎస్ కు అందివ్వడం జరుగుతుందన్నారు. సీఆర్పీలు శ్రావణి ,శ్రీ విద్య, వివో ఏ కృష్ణవేణి పలువురు పొదుపు సంఘ సభ్యులు ఉన్నారు.

జగనన్న తోడు... మహిళలకు వరం

విశాలాంధ్ర - నందికొట్కూరు : జగనన్న తోడు పథకం మహిళలకు ఒక వరం లాంటిదని మున్సిపల్ కమిషనర్ పి. కిషోర్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జగనన్న తోడు పథకం ఆరవ విడత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ హర్ష పోగు ప్రశాంతి వర్చువల్ పద్ధతిలో పాల్గొనడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ జగనన్న తోడు పథకం ద్వారా రుణాలు పంపిణీ, లబ్ధిదారులకు వడ్డీ జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిరు వ్యాపారులకు, సాంప్రదాయ వృత్తిదారులకు ఈ జగనన్న తోడు పథకం ద్వారా రూ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం మరియు గతంలో రుణాలు పొందిన వారికి వారి బ్యాంకు ఖాతాలో వడ్డీ జమ అవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఏపిఎం శాంతకుమారి, సిబ్బంది మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీవో1ను ప్రభుత్వం రద్దు చేయాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రజాస్వామ్య హక్కులను హరించేలా ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 1ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా కార్యదర్శి సుంక య్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏఐటియుసి మండల కార్యదర్శి రామ

కృష్ణ,రాముడులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజా స్వామ్యహక్కులను ప్రజల గొంతును నొక్కిందికే ప్రభుత్వం చీకటి జీవోను తెచ్చింది అన్నారు. చీకటి జీవోను రద్దు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో ఆయా రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని నేడు నంద్యాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలను అణిచివేసేందుకు ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చట్టాన్ని తిరిగి తెచ్చి ర్యాలీలు బహిరంగ సభలు సమావేశాలపై ఆంక్షలు విధించడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని తెలిపారు.

వ్యాసరచన పోటీలలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల : జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్న తమ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేసినట్లు నేషనల్ విద్యాసంస్థల అధినేత డా. యస్. ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను అభినందించిన ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు కేవలం విద్యార్జనకే పరిమితం కాకుండా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. తమ కళాశాల విద్యార్థులు అలీషా, రాజేశ్వరి, వసుంధర, గౌతంకుమార్ లు రాష్ట్ర స్థాయికి ఎంపికై ఒక్కొక్కరు 3000 రూపాయల నగదు పారితోషకం పొందినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అధ్యాపకులు వహాబ్ ను ఆయన అభినందించారు.

గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర - పగిడ్యాల : జగనన్న కాలనీలో చేపట్టిన గృహ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో వెంకటరమణ బుధవారం లబ్ధిదారులకు తెలిపారు. మండల పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామంలోని జగనన్న కాలనీని ఆయన పరిశీలించారు నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వము ఇసుక, సిమెంటు, ఐరన్, అందిస్తున్నామని తెలిపారు. జగనన్న కాలునికి నీటి సమస్య అధికంగా ఉందని లబ్ధిదారులు తెలపడంతో వెంటనే నూతన పైప్ లైన్ నిర్మాణము చేపట్టాలని సర్పంచుకు తెలిపారు. కార్యక్రమంలో నెహ్రూ నగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్థలాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు పట్టణంలో ని బేడ బుడగ జంగం

సంక్షేమం కొరకు వారి అభివృద్ధికి కమ్యూనిటీ హాల్ మరియు శ్మశానం ఏర్పాటు కొరకు స్థలాలు మంజూరు చేయాలని స్థానిక సంఘము అధ్యక్షుడు మల్లిఖార్జున, కార్యదర్శి , గౌరవ అధ్యక్షుడు కోరారు. ఈ మేరకు బుధవారం తహశీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. వెలుగోడు పట్టణం లో సుమారు 100 బుడగ జంగాల కుటుంబాల వారు, చిన్న చిన్న వ్యాపారు లు చేసుకుంటూ జీవిస్తున్నారు. మమ్ములను ఎస్.సి లుగా గుర్తించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నా మా కోరిక ఇంతవరకు నెరవేర్చలేదు. మేము చాలా దుర్భర జీవితం గడుపుతున్నాము. మా కుల అభివృద్ధి కి మా సమస్యలను నెరవేర్చాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో కురువన్న, శంకర్,ఈ శ్వరయ్య, పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

విశాలాంధ్ర-డోన్ : పార్టీ అభ్యున్నతి కోసం టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి డోన్ నియోజకవర్గ ఇంఛార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు.ఇదేంఖర్మ కార్యక్రమంలో భాగంగా బుధవారం టిడిపి పట్టణ అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పరిపాలన సైకో పరిపాలనలాగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయకుండా ప్రతి పక్ష పార్టీలు నేతలపై కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్నారన్నారు.డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి మాటున అనేక అక్రమాలు జరుగుతున్నాయన్నారు. టీడీపీ నాయకులను వైసీపీ నాయకులు భయపెట్టి పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు.ఎంత భయపెట్టిన టిడిపి కార్యకర్తలు బయపడరని, వైసిపి పార్టీని ఇంటికి పంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మండల అధ్యక్షుడు శ్రీను, నాయకులు గంధం శ్రీను, నాగేంద్ర పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిద్దయ్య

విశాలాంధ్ర - కర్నూలు : ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయాలని ఫిబ్రవరి 20 నుండి హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని విద్యార్థి,యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిద్దయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ పిలుపునిచ్చారు.బుధవారం కర్నూలు పట్టణంలో ఎస్టియు భవన్ నందు విద్యార్థి, యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గిద్దయ్య, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కేవీ నారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆర్లప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, డివై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నాగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి భరత్ కుమార్,పీ డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటుతున్న ప్రత్యేక హెూదా విభజన హామీల గురించి మాట్లాడకుండా విద్యార్థులను యువజనలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ప్రత్యేక హెూదా విభజన హామీలు నా ప్రభుత్వం వస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా సాధిస్తానని రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు విద్యార్థులతో కలిసి మాట్లాడిన ముఖ్యమంత్రి ఈరోజున ఢిల్లీకి వెళ్లడం తప్ప యువజన హామీలు, ప్రత్యేక హెూదా గురించి మాట్లాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు, అదేవిధంగా రాయలసీమకు రావలసిన ప్రత్యేక నిధులు, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిన 11 విశ్వవిద్యాలయాల నిధులు గురించి మాట్లాడకుండా మాయ మాటలు చెబుతూ మేఘాలపైన పరిపాలన చేస్తున్నారని అన్నారు అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ,గిరిజన యూనివర్సిటీ ,పెట్రోలియం యూనివర్సిటీ ,క్యాన్సర్ హాస్పిటల్ నిధులు కడప ఉక్కు పరిశ్రమ, కేంద్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను నయవంచన చేస్తున్నారని అందుకే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను యువకులను చైతన్య పరిచే ఆ దిశగా పోరాటాలు రూపొందించి ప్రత్యేకత హెూదాను సాధిస్తామని ఈనెల 20న హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు విద్యార్థి యువజన సంఘాలతో పాటు విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యంలో బస్సు యాత్ర బయలుదేరుతున్నదని ఈ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలువునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి నాయకులు మనోహర్ మాణిక్యం, చంద్రశేఖర్,పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు చంటి, మునిస్వామి, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు సాయి ఉదయ్, ఏఐవైఎఫ్ నగర్ కార్యదర్శి బిషన్న, రమణ, శరత్ కుమార్, బన్నీ మొదలైన వారు పాల్గొన్నారు.

గృహా నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : జగనన్న గృహాల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సిపిఐ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల స్థలాలకు కేటాయించే స్థలం ఇంతవరకు కూడా కనీసం బేస్ మట్టంకు కూడా నోచుకోని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అదేవిధంగా గృహ నిర్మాణాలకు పేద ప్రజలకు 1.80 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, ఈ మొత్తం దేనికీ సరిపోదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జగనన్న గృహాల నిర్మాణా లకు 5 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. బిల్లులు కూడా లబ్ధిదారులకు సక్రమంగా పడడం లేదని ఆరోపించారు. అలాగే టిడిపి హయాంలో కట్టించిన టిడ్కో ఇళ్లు వెంటనే పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వలేని పక్షంలో పేదలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు, సర్ధాజ్ పటేల్, వీరేష్, ఈరన్న,చిన్నోడు పాల్గొన్నారు.

కాలానుగుణ వసతిగృహం ప్రారంభం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలంలోని పెద్ద తుంబలం గ్రామంలో కాలానుగున వసతి గృహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగప్ప చేతుల మీదుగా బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద తుంబలంలో విశాల పొదుపు గ్రూపు సౌజన్యంతో కాలానుగున వసతి గృహము నిర్మించడం జరిగిందని, తల్లిదండ్రులు వలసలు వెళ్లిన పిల్లల కోసము కాలానుగుల వసతి గృహాన్ని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులుగా అంచలంచలుగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలు ఆయన మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు గౌస్, బసప్ప, దాసన్న, ఉపాధ్యాయులు నరసింహులు, ఆంజనేయ,సిఆర్పి గోవింద రాజులు, వాలంటీరి ఉపాధ్యాయులు బసవరాజు, రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న సీఎం

విశాలాంధ్ర - వెల్దుర్తి : మన రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న జగన్ పరిపాలన కు బుద్ధి చెప్పాలని వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు బలరాం గౌడ్ అన్నారు. బుధ వారం పట్టణం లోని 14వ వార్డు లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. వారు ప్రజలతో మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలని చెప్పి మాయ మాటలు చెబుతూ నిత్యవసర సరుకులు ,అధిక ధరలకు, అమ్ముతూ కేంద్రం నుంచి తెచ్చిన డబ్బును రాష్ట్ర అభివృద్ధికి ఖర్చు పెట్టకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం కు ఓట్లు వేసి మన రాష్ట్రాన్ని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న గోపాల్ గౌడ్,సుధాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి అజయ్, వీరభద్రుడు, మెకానిక్ నారాయణ,బజారు, రామచంద్రుడు, అనుకలి కిట్టు,టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పేదలకు వరం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వైఎస్సార్ భీమా పేదలకు వరం లాంటిదని గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కె యల్లప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న తుంబలం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన లింగప్ప భార్యకు వైఎస్సార్ భీమా పథకం కింద తక్షణ సహాయం కింద 10 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ బొడ్డన్న, ఇస్మాయిల్, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

కృష్ణ బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-దేవనకొండ : కృష్ణా నది బోర్డు కార్యాలయాన్ని కర్నూలు లోనే ఏర్పాటు చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి యం. జగదీష్, మండల కార్యదర్శి శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రభుత్వం బలవంతంగా 50శాతం నీటిని డిమాండ్ చేయడంతో పాటు,క్యారి ఓవర్ జలాలు వాడుకోవడానికి అనుమతించాలనే కెఆర్ఎంబి చైర్మన్ ప్రాజెక్టు ల వారీగా భాచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపుల ప్రకారం ఎపి 66శాతం అనగా 512.4 టీఎంసీ,తెలంగాణ ప్రభుత్వం కు 34శాతం 298.96 టీఎంసీ నీటిని 2015 జూలై 19 తేదీన ఎపి, తెలంగాణ ప్రభుత్వం అధికారులు సంతకాలు చేయడం జరిగిందన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమల్లోకి వచ్చేవరకు ఒప్పందం అమలులో ఉంటుందని ,కృష్ణా నదీ పరివాహక ప్రాంతానికి సంబంధంలేని విశాఖపట్నం జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. కృష్ణా నది బోర్డు కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని ఎపి సమగ్రాభి . వృద్ధి అధ్యయన వేదిక ఏక గ్రీవ తీర్మానం చేయటం జరిగిందని తక్షణమే కర్నూలులోనే ఏర్పాటు చేసి రాయలసీమ వాసులకు న్యాయం చేయలన్నారు.

కులమతాలకతీతంగా పథకాలు

విశాలాంధ్ర-మద్దికెర:మాది ప్రజా ప్రభుత్వం అని,జగనన్న అందరివాడు అని పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని సచివాలయం మూడు,నాలుగు లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ కుల,మత, పార్టీలకతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు వాలంటరీ, గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా పేదల ముంగిట ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు.ఈకార్యక్రమంలో మద్దికెర మండల అధికారులు,వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేందుకే ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-కర్నూలు : కర్నూల్ నగరంలోని సోమిశెట్టినగర్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నవోదయ ఐక్య సంఘం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమానికి అధ్యక్షురాలుగా ఏపీ మహిళా సమైక్య కర్నూలు నగర గౌరవాధ్యక్షురాలు ప్రమిలమ్మ అధ్యక్షత వహించగా న్యాయ నిర్ణయతలుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిద్దయ్య, నగర డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుకలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల అనంతరం బహుమతుల ప్రధానం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి గిద్దయ్య, నగర డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుకలు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మన సంస్కృతి సాంప్రదా యాలను పరిరక్షించుకోవడమే మహిళల్లో చైతన్యం కోసం కుల,మత ప్రాంతాలకు అతీతంగా మేమంతా భారతీయులం అనే చాటి చెప్పే విధంగా ముగ్గుల పోటీలు ఉంటాయని ఇందులో పాల్గొన్న మహిళలందరికీ ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా సహృదయ భావంతో తీసుకోవాలని వారు తెలియజేశారు. మొదటి బహుమతి ఆర్.గౌతమి, రెండో బహుమతి మల్లేశ్వరి ,మూడవ బహుమతి మల్లికలు గెలుపొందారు. పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మెంబర్ వైజె.అరుణ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప ,నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి ,సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు ,కారుమంచి, నగర కార్యదర్శి బిసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు శరత్, నవోదయ ఐక్య సంఘం నాయకురాలు ఫాతిమా, వరలక్ష్మి ,మల్లేశ్వరి ,స్వర్ణలత,ఏఐటియుసి నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ ,చంద్ర ,ఏపీ మహిళా సమైక్య నగర అధ్యక్షురాలు శ్రావణి రెడ్డి, నగర కోశాధికారి జయమ్మ, జిల్లా వ్యవసాయ మండల చైర్మన్ మహేశ్వర్ రెడ్డి ,19వ వార్డు వైసీపీ నాయకులు తిరుపాల్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కోడుమూరు : సంక్రాంతి సెలవుల్లో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలల్లో తరగతులు నిర్వహిస్తే అటువంటి పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి కోరారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.రంగస్వామి మాట్లాడుతూ సంక్రాంతి సెలవులలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఈఓ, ఆర్ఐవో చెప్పడం జరిగిందిని గుర్తు చేశారు. సెలవులు అనేవి విద్యార్థుల మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలగడానికి ఉపయోగ పడతాయని, కానీ సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఒత్తిడికి గురిచేయడం జరుగుతుందన్నారు. అలాంటి విద్యాసంస్థలపై సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. కావున సెలవుల్లో తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు సిద్దు, ఉదయ్,బాషా పాల్గొన్నారు.

పోషకాహారంతో క్షయ వ్యాధి నిర్మూలన

విశాలాంధ్ర - కర్నూలు హాస్పిటల్ : నగరంలోని మెరిడియన్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఉదయం 'ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత అభియాన్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లెప్రసి ఎయిడ్స్, టీబి ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిక్షయ మిత్ర"గా చేరి క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని వారికి క్రమం తప్పకుండా ఆరు మాసాల పాటు పోషకాహారాన్ని ఇవ్వడం వలన ఈ వ్యాధిని నయం చేయవచ్చు అన్నారు. ముఖ్యంగా పౌష్టికాహారం మరియు గుడ్లు క్రమం తప్పకుండా అందించాలన్నారు. కార్యక్రమానికి కంటే ముందుగా 18 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఆహారము మరియు గుడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ జి మాధవి, టీబి సూపర్వైజర్ జి. విజయబాబు, టీబి హెచ్‌విజీ.వరలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ యంత్రాంగం

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : సీఎం జగన్ పాలనలో ప్రభుత్వ యంత్రాంగం ప్రతి ఇంటికి చేరిందని మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రౌడూరు గ్రామంలో బుధవారం"గడప గడపకు ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా ఎమ్మె ల్యే బాలనాగిరెడ్డి గ్రామంలోని ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరుపై, పథకాల అమలు తీరుపై గ్రామ ప్రజలతో చర్చించారు. అలాగే గ్రామంలో సమస్యలపై విచారించారు. సీఎం జగన్ ప్రజల కష్టాలను గుర్తించి సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల గడపకు చేరుకునే విధంగా వ్యవస్థను నిర్మించిన సీఎంకే దక్కుతుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి, జిల్లా కార్య దర్శి ఆత్రేగౌడ్, మండల ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, నాయకులు ప్రహ్లాదా చారి, ఏకాంబరె రెడ్డి, సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి ,నర్సారెడ్డి, క్యాంప్ అనిల్ కుమార్, గుడి కంబాలి, నది చాగి, ఎరిగేరి , కౌతాళం సర్పంచులు సిద్దేశ్ ,మహేష్, నీలకంఠ రెడ్డి, పాల్ దినాకర్, వడ్డే రామన్న పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర- కర్నూలు లీగల్ : టిడ్కో గృహాల పత్రాలను అందజేసిన కార్పొరేటర్ విక్రమ్‌సింహారెడ్డి బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు టీడ్కో గృహాలను పంపిణీలో భాగంగా పేదలకు పత్రాలను అందజేశామన్నారు. రాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా ముఖ్యమంత్రి చేస్తు న్నారన్నారు.గృహాల్లో నివసించాలని వారికి బ్యాంకులలో రుణాలు మంజూరుచేశామన్నారు.

భర్త పై కేసు నమోదు

విశాలాంధ్ర-హెూళగుంద : హెూళగుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంగలేదాహల్ గ్రామానికి చెందిన జయమ్మ చిప్పగిరి మండలం రామ దుర్గం గ్రామానికి చెందిన కోటితో 9 ఏళ్ల క్రితం వివాహం అయినదని ఎస్ఐ అబ్దుల్ జహీర్ బుధవారం తెలిపారు. అయితే జయమ్మను భర్త కోటి మరియు అతని బంధువులు వేధిస్తూ వరకట్నం తీసుకురావాలంటూ వేధిస్తున్నారన్నారు. అలాగే 9 ఏళ్ల నుండి వివాహం జరిగిన సంతానం కాలేదంటూ భర్త కోటి మరో మహిళతో రెండవ వివాహం చేసుకున్నారంటూ జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో బుధవారం ఏజియం రమేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మహమ్మద్ ఆల్తాఫ్ అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. వేడుకలకు ఆర్ ఐ దుర్గాలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై భోగి, మకర సంక్రాంతి, కనుమ గురించి చిన్నారులకు వివరించారు. పండగను పల్లె ప్రజలు మూడు రోజుల పాటు అంగ రంగ వైభవంగా జరుపుకుంటారు, నెల రోజుల పాటు చేసిన గొబ్బెమ్మలను పిడకలుగా చేసి భోగీ మంటల్లో వేస్తారనారు. సంబరాల్లో చిన్న పిల్లలకి రేగి పండ్లు, పూలను తలపై పోసి ఆశీర్వదించారు. ముందుగా నిర్వహించిన గాలి పాటు లు ఎగురవేయడం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముంతాజ్ బేగం, రాధ పాల్గొన్నారు.

మద్దికెర : మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని విద్యాసాయి పాఠశాల యందు సంక్రాంతి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకుని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సంక్రాంతి ముగ్గులు, భోగి మంట లు, చిన్నారి కాళిదాసు వేష ధారణతో సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించా యి.కస్పాండెంట్ యజ్ఞం మాధవ్ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు బాల సునితలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలను జరుపుతున్నామని మన సంప్రదాయాన్ని కుల మతాలకు అతీతంగా విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం వల్ల పండుగ ప్రాశస్త్యం అందరికీ అర్థమవు తుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా బంగారమ్మవ్వ దేవర

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోనే అట్టేకల్లు గ్రామంలో గ్రామ దేవత బంగారమ్మవ్వ ఊరు దేవర మహెూత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. దేవర సందర్భంగా అర్ధరాత్రి నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించి బలిదానం చేశారు. తెల్లవారుజామున ఆలయ పూజారులు అమ్మవార్లకు జలాభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన, మంగళ హారతి, పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ దేవతల దేవర మహెూత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వరప్రసాద్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిడిపి నియోజకవర్గ నాయకులు కోట్ల వంశీ, ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మాజీ డైరెక్టర్లు కృష్ణ యాదవ్, మల్లి కార్జున టిడిపి నాయకులు మహేష్, వీరేష్, సతీష్, గ్రామ పెద్దలు, భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- నందవరం : నిజాలు నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర అని దేశాయ్ నెట్వర్క్ అధినేత దేశాయ్ గురురాజరావు అన్నారు. బుధవారం దేశాయ్ నెట్వర్క్ కార్యాలయంలో నూతన విశాలాంధ్ర 2023 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.71 సంవత్సరాల చరిత్ర కలిగిన విశాలాంధ్ర పత్రిక ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని,ప్రజల పక్షాన నిలబడి నిజాలను నిర్భయంగా రాసె పత్రిక అని కొనియాడారు. ఏ పత్రికలైన ఏక పక్షంగా వ్యవహరించారదని,ముఖ్యంగా అన్ని కార్యాలయాలలో జరిగే అవినీతి పై వెలికి తీసి నిజాలు నిర్భయంగా రాసినపుడే పత్రికలకు విలువ పెరుగుతోందని తెలిపారు. అలాంటి వాటిలో నిజాలు నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, జయరాజ్, దేశాయ్ యూత్ అసోసియేషన్ నాయకులు షాదిక్,రఘు, శివ,రవి,కాశిం,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారుల మాటంటే లెక్క లేదా?

విశాలాంధ్ర - కోసిగి : జిల్లాస్థాయి అధికారుల మాటంటే లెక్కలేకుండా పోయిందని, పై అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా కోసిగి మండలంలో ఉన్న విద్యాశాఖ మరియు పొదుపు లక్ష్మి సంఘం మరియు ఆ శాఖలో పనిచేసే అధి కారులు వ్యవహరిస్తున్నారని జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్నటువంటి సీజనల్ హాస్టల్ లను తనిఖీకి రావడం జరిగిందని, అయితే మండలానికి నాలుగు సీజనల్ హాస్టల్లో మంజూరై 15రోజులు కావస్తున్న ఇంతవరకు ఏ ఒక్క సీజనల్ హాస్టల్ ప్రారంభించకపోయేసరికి ఆయన అసహనంతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి అది .కారులు సీజనల్ హాస్టల్లో ప్రారంభించాలని అనుమతులు ఇచ్చిన ఇంత వరకు, ప్రారంభం కాకపోవడం సిగ్గుచేట న్నారు. ఐరనగల్లు, కందుకూరు, కోసిగిలో రెండు సీజనల్ హాస్టల్లను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రోజు గడువు ఇస్తా నని ఈ గడువులోగా హాస్టలను ప్రారంభించక పోతే ఆయా శాఖ అధి కారులపై శాకాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్కడి నుంచి స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థినిలు బాగా చదివి మంచి మార్కులు సంపాదించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకో రావాలన్నారు. ఎంఈఓ నారాయణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మారుతి, ప్రధానోపాధ్యాయులు నీలకంఠ, కృష్ణమూర్తి మరియు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

డిజిటల్ లైబ్రరీ పోస్టులు విడుదల చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ పోస్టులు తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ జేఏసీ జిల్లా నాయకులు ఉప్పర నాగరాజు కోరారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర ఉన్న గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సుభాష్ చంద్రబోస్ కు ఏపీ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీలలో, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో, గురుకుల, ఏపీ మోడల్ స్కూల్స్, కాలేజీలలో లైబ్రరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గత 12 సంవత్సరాల నుండి ఎటువంటి లైబ్రరీ పోస్టులు విడుదల చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో దాదాపు రెండు లక్షల మందికిపైగా లైబ్రరీ సైన్స్ చదివిన నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. గ్రంథాలయ అధికారి రామ్ కుమార్, ఏపీ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగులు రామాంజనేయులు, శ్రీనివాసులు, రవి కిరణ్, చంద్రశేఖర్, వినోద్, శివ, షేక్షావలి, రహిమాన్ పాల్గొన్నారు.

14, 15న జీ తెలుగు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర -కర్నూలు : జీ తెలుగులో ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందిస్తూ జనవరి 14వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానుందన్నారు. టీవీ స్టార్స్‌లతో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి, శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించారని,అంతేకాకుండా కొన్ని ఆహ్లాదకరమైన గేమ్‌లు ఉన్నాయన్నారు. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటాపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాయన్నారు. సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా హాజరైన క్యూట్ బబ్లీ మృణాల్ ఠాకూర్ అందరి హృదయాలను గెలుచుకున్నారన్నారు. రెండో భాగం జనవరి 15 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుందని, సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో ఉంటాయన్నారు. ప్రేక్షకుల్లానే, ఆమె కూడా టీవీ స్టార్స్ యొక్క పర్ఫార్మెన్స్‌లు వీక్షించారని, సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీవీ స్టార్స్ ను రెండు టీమ్లుగా విభజించారని,ఈ రెండు టీమ్లకు హరిత, అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరించారన్నారు.ఈ రెండు టీమ్ల మధ్యే డ్యాన్స్ పర్ ఫార్మెన్సు, ఆటలు, కుండ పగులగొట్టడం,సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలతో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదని తెలిపారు.